
మరో ప్రజా సంకల్పం

సోమవారం, 19 అక్టోబరు 2026 | Evening News Bulletin | పేజీలు : 10



రాష్ట్రంలో మూడు రోజులపాటు సాగిన స్థానిక సంస్థల నామినేషన్ల పర్వంలో అడుగడుగునా చంద్రబాబు వెన్నుపోటు పార్టీ నాయకులు.. గూండాలు, రౌడీల్లా స్వైరవిహారం చేసి ప్రజాస్వామ్యానికి పాతర వేస్తుంటే.. పచ్చ పారల ఈనాడు ఏకగ్రీవాలంటూ కథనాలు వండివారుస్తోంది. నిస్సిగ్గుగా నికృష్ణ రాతలు రాస్తోంది. కూటమి గూండాలు వైయస్సార్ సీపీ అభ్యర్థులను కనీసం నామినేషన్లు వేయనివ్వకుండా అరాచకాలకు తెగబడ్డారు. పోలీసులు సైతం వారికి వంత పాడుతూ.. గన్నులు గురిపెట్టి వైయస్సార్ సీపీ అభ్యర్థులను పోలింగ్ కేంద్రాల నుంచి తరిమివేశారు. కడప, పులివెందుల, పుంగనూరు, తిరుపతి, తాడిపత్రి, ధర్మవరం, ఆళ్లగడ్డ, గురజాల, పిడుగురాళ్ల, దాచేపల్లి తదితర ప్రాంతాల్లో జరిగిన దారుణాలేమీ ఈనాడుకు కనిపించవు. పైగా వైయస్సార్ సీపీ వారిని నామినేషన్లే వేయనీయకుండా చేస్తే.. ఆ స్థానాల్లో కూటమి అభ్యర్థుల ఏకగ్రీవమంటూ కథనం వేయడంపై రాజకీయ విశ్లేషకులు, పాత్రికేయులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.

ఈనాడు పచ్చపాతం!



అరాచకాలకు వత్తాసు

నామినేషన్లు వేయనీయకుండా అడ్డుకుంటే.. ఏకగ్రీవాలంటూ కథనాలా?

దాడులు, బెదిరింపులు, గృహనిర్బంధాలు కనిపించవా?

ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేస్తుంటే టీడీపీకి భజన చేయడమే ఈనాడు పనా?



- అభ్యర్థులను నామినేషన్లనే వేయనీయకపోతే..ఏకగ్రీవం అవుతుందా?
- బెదిరింపులు, దాడులు, దౌర్జన్యాలతో ప్రజాస్వామ్యం అపహాస్యం
- వైయస్సార్ సీపీ అభ్యర్థుల నామినేషన్ల చించివేత, గృహనిర్బంధం, దాడులు
- అయినా అన్యాయాలు, దారుణాలను ప్రస్తావించని ఈనాడు
- పైగా కూటమికే విజయావకాశాలంటూ నీచ నికృష్ట రాతలు
- కడప, పులివెందుల, పుంగనూరు, రాయచోటి, తిరుపతి, దర్శి, ఆళ్లగడ్డ, గుత్తి..అన్నిచోట్లా కూటమి స్వైర విహారం
- ఏకపక్షంగా ఎన్నికలు ప్రక్రియ..పక్షపాతంగా కథనాలు
- ఈనాడును ఏవగించుకుంటున్న ప్రజలు



పుంగనూరులో ఎంపీ మిథున్ రెడ్డి కాన్వాయ్ పై దాడి చేస్తున్న పచ్చగూండాలు

పుంగనూరులో వైయస్సార్ సీపీ నామినేషన్లు చెత్తబుట్టలో వేసిన టీడీపీ మూకలు



- మిగతా 1-6 పేజీల్లో..

ఈనాడు పచ్చపాతం!

అరాచకాలకు వత్తాసు

టీడీపీ దౌర్జన్యాలు కనిపించవా.. ప్రజాస్వామ్యంపై దాడులు వినిపించవా?

పుంగనూరులో ఎంపీ మిథున్‌రెడ్డి కాన్వాయ్‌పై దాడి

పుంగనూరులో వైయస్ఆర్‌సీపీ లోక్‌సభాపక్ష నేత, ఎంపీ పీవీ మిథున్‌రెడ్డి పార్టీ అభ్యర్థులను నామినేషన్లు వేయించేందుకు తీసుకెళ్తుండగా టీడీపీ శ్రేణులు రాళ్లు, కర్రలు, రాడ్లతో ఆయన కాన్వాయ్‌పై దాడికి దిగిన ఘటన కలకలం రేపింది. అదే పట్టణంలో తొమ్మిదో వార్డు అభ్యర్థి ఎస్ఎం నయాజ్ తన భార్యతో కలిసి నామినేషన్ వేయడానికి వెళ్తుండగా అడ్డుకుని, దాడి చేసి పత్రాలను లాక్కున్న ఘటన కూడా చోటుచేసుకుంది. పోలీసుల సమక్షంలోనే ఇలాంటి పరిణామాలు జరిగినా వాటిపై ఈనాడు ప్రధానంగా స్పందించకపోవడం ఎందుకు?

ఎంపీ మిథున్ రెడ్డి సెక్యూరిటీ సిబ్బందిపై దాడి చేస్తున్న పచ్చగూండాలు



ఎంపీ మిథున్ రెడ్డి కాన్వాయ్ పై కర్రలతో దాడి చేస్తున్న పచ్చగూండాలు



మిథున్ రెడ్డి వెళ్తున్న కారుపై కర్రలు, రాళ్లతో దాడి చేస్తున్న టీడీపీ గూండాలు



దాడిలో తీవ్రంగా గాయపడిన ఎంపీ మిథున్ రెడ్డి భద్రతా సిబ్బంది



పుంగనూరులో ఎంపీ మిథున్‌రెడ్డి కాన్వాయ్ పై దాడి చేస్తున్న పచ్చగూండాలు



రక్తంతో తడిచిన చొక్కాతో ఎంపీ మిథున్‌రెడ్డి.. నామినేషన్ తీసుకోని రిటర్నింగ్ అధికారి



టీడీపీ గూండాల దాడిలో ధ్వంసమైన వాహనాలు..



ధ్వంసమైన కారులో లిక్కర్ బాటిల్స్ తెచ్చి నిలబెట్టిన టీడీపీ నేతలు



ఈనాడు పచ్చపాతం!

అరాచకాలకు వత్తాసు

టీడీపీ దౌర్జన్యాలు కనిపించవా.. ప్రజాస్వామ్యంపై దాడులు వినిపించవా?

కడపలో నామినేషన్ కేంద్రాల వద్ద దాడులు

కడప కార్పొరేషన్‌లోని నామినేషన్ కేంద్రాల వద్ద వైయస్ఆర్‌సీపీ అభ్యర్థులు, నాయకులపై దాడులు జరిగిన ఘటనలు తీవ్ర ఆందోళన కలిగించాయి. గాంధీనగర్ నామినేషన్ కేంద్రం వద్ద కర్రలతో దాడులు చేయడం, అభ్యర్థుల చేతుల్లోని పత్రాలను లాక్కోవడం, మహిళా అభ్యర్థులపై దాడులకు పాల్పడటం వంటి ఘటనలు చోటుచేసుకున్నాయి. మాజీ కార్పొరేటర్ కుమారుడు మురాద్‌పై కత్తితో దాడి జరిగినట్లు పార్టీ శ్రేణులు వెల్లడించాయి. మాజీ డిప్యూటీ మేయర్ తన బంధువును నామినేషన్ వేయించేందుకు తీసుకెళ్లిన సమయంలో ఆయనపైనా దాడి జరిగినట్లు తెలిపాయి. నామినేషన్లు వేయడానికి వస్తే చంపేస్తామంటూ బెదిరింపులు చేసిన ఘటనలూ వెలుగులోకి వచ్చాయి. ఇంతటి పరిణామాలు జరిగినా వాటిని విస్మరించి ఏకగ్రీవాల గురించి రాయడమేనా పాత్రికేయ బాధ్యత?

కడపలో నామినేషన్లు వేయడానికి వెళ్తున్న YSRCP అభ్యర్థులను అడ్డుకున్న టీడీపీ మూకలు



ఏ నా కొ.డైనా నామినేషన్ వేయమను చూద్దాం అంటూ కడప ఎమ్మెల్యే భర్త వార్నింగ్



కడప ఎమ్మెల్యే మాధవీరెడ్డి మేనల్లుడు మనోజ్ రెడ్డి దాష్టీకం... రాళ్ల దాడి



కడపలో మాజీ డిప్యూటీ మేయర్ తనయుడు మురాద్ బాషాకు కత్తి పోట్లు



నిరసన చేస్తున్న మాజీ డిప్యూటీ సీఎం అంజాద్ బాషా అరెస్టు



కడప గాంధీనగర్ నామినేషన్ సెంటర్ వద్ద నామినేషన్ వేసేందుకు వెళ్లిన శాంసన్ పై టీడీపీ గూండాల దాడి



ఈనాడు పచ్చపాతం!

అరాచకాలకు వత్తాసు

టీడీపీ దౌర్జన్యాలు కనిపించవా.. ప్రజాస్వామ్యంపై దాడులు వినిపించవా?

పులివెందులలో పోలీసుల కాల్పులు.. బాష్పవాయు ప్రయోగం

పులివెందులలో వైయస్ఆర్సీపీ అభ్యర్థులు నామినేషన్లు వేయకుండా అడ్డంకులు సృష్టించారని పార్టీ నేతలు పేర్కొన్నారు. పరిస్థితిని ఎస్పీ, డీఐజీ దృష్టికి తీసుకెళ్లిన తర్వాత నామినేషన్లు వేసుకునేందుకు సమయం ఇచ్చినా, ఆ సమయంలోనే పోలీసులు అడ్డుకున్నారని విమర్శించారు. లాఠీచార్జి, బాష్పవాయు ప్రయోగం, గాల్లోకి కాల్పులు జరిగిన ఘటనలు తీవ్ర వివాదానికి దారితీశాయి. పోలీసుల వాహనాలు, రాళ్ల దాడులకు సంబంధించిన అంశాలపైనా సమగ్ర విచారణ జరగాల్సి ఉంది. ఈ ఘటనలన్నింటినీ విస్మరించి కూటమి ఏకగ్రీవాల గురించి మాత్రమే ప్రచారం చేయడం వాస్తవాలను ప్రజలకు దూరం చేయడమే.

నామినేషన్ వేయడానికి వెళ్తుండగా లాఠీచార్జ్ చేసిన పోలీసులు



పులివెందులలో వైయస్సార్ సీపీ నాయకులు, కార్యకర్తలపై టియర్ గ్యాస్ ప్రయోగిస్తున్న



పులివెందులలో పోలీసుల కాల్పులు



పులివెందులలో చికెన్ సెంటర్‌ను తగలబెట్టేందుకు పెట్రోల్ తీసుకెళ్తున్న టీడీపీ గూండాలు





పులివెందులలో వైయస్సార్ సీపీ నేతకు చెందిన చికెన్ సెంటర్ ను తగలబెట్టేందుకు పెట్రోల్ తీసుకెళ్తున్న టీడీపీ గూండాలు



పులివెందులలో దాడికి గురైన వైయస్సార్ సీపీ నాయకుడు

పులివెందులలో గడికోట పవన్ కుమార్ పై కత్తిపోట్లు.. కాలికి, చేతికి తీవ్ర గాయాలు




ఈనాడు పచ్చపాతం!

అరాచకాలకు వత్తాసు

టీడీపీ దౌర్జన్యాలు కనిపించవా.. ప్రజాస్వామ్యంపై దాడులు వినిపించవా?

రాయచోటిలో పార్టీ కార్యాలయంపై దాడి

రాయచోటిలో వైయస్ఆర్సీపీ కార్యాలయానికి నిప్పంటించడం, బయట ఉన్న వాహనాలను దహనం చేయడం వంటి ఘటనలు చోటుచేసుకున్నాయి. ఆ సమయంలో నియోజకవర్గ ఇన్‌చార్జి గడికోట శ్రీకాంత్‌రెడ్డి కార్యాలయంలోనే ఉన్నారు. వైయస్ఆర్సీపీ చైర్మన్ అభ్యర్థి జిన్నా షరీఫ్‌పై వరుసగా దాడులు జరిగినట్లు పార్టీ వర్గాలు తెలిపాయి. ఇలాంటి ఘటనలు ప్రజాస్వామ్య వాతావరణాన్ని దెబ్బతీస్తుంటే, వాటిని పక్కనపెట్టి ఏకగ్రీవాలంటూ కథనాలు ప్రచురించడం పత్రికా ధర్మానికి విరుద్ధం.



వైయస్సార్ సీపీ ఆఫీస్ వద్ద కార్లను తగలబెట్టిన టీడీపీ గూండాలు

గడికోట శ్రీకాంత్ రెడ్డి YSRCP ఆఫీస్‌లో ఉండగానే నిప్పు పెట్టిన టీడీపీ గూండాలు



పార్టీ ఆఫీస్ నుంచి బయటకు వస్తున్న గడికోట శ్రీకాంత్ రెడ్డి



మున్సిపల్ చైర్మన్ అభ్యర్థి షరీఫ్ కారు ధ్వంసం



రాయచోటిలో కారును రాడ్డుతో కారును ధ్వంసం చేస్తున్న టీడీపీ రౌడీలు



రాయచోటిలో పచ్చమూకల దాడిలో పూర్తిగా కాలిపోయిన కారు



కార్లపై కర్రలతో కొడుతూ.. పెట్రోల్ పోస్తున్న టీడీపీ గూండాలు



ఈనాడు పచ్చపాతం!

అరాచకాలకు వత్తాసు

టీడీపీ దౌర్జన్యాలు కనిపించవా.. ప్రజాస్వామ్యంపై దాడులు వినిపించవా?

తిరుపతిలో మేయర్ అభ్యర్థికి నామినేషన్ కష్టాలు

తిరుపతిలో వైయస్ఆర్‌సీపీ మేయర్ అభ్యర్థి వాసు యాదవ్ నామినేషన్ వేయడానికి వెళ్లినప్పుడు బెదిరింపులు ఎదురయ్యాయని పార్టీ నేతలు తెలిపారు. ఆయన వెంట వెళ్లిన ఎంపీ గురుమూర్తిని కూడా అడ్డుకున్నారని, నామినేషన్ పత్రాలను లాక్కునేందుకు ప్రయత్నించారని పేర్కొన్నారు. పలుమార్లు ప్రయత్నించిన తర్వాత, తల్లితో కలిసి నిరసన తెలిపిన అనంతరం వాసు యాదవ్ నామినేషన్‌ను అధికారులు స్వీకరించారని వెల్లడించారు. అభ్యర్థి నామినేషన్ హక్కు కోసం ఇన్ని అవస్థలు పడాల్సి వచ్చినా ఈనాడు కథనాల్లో ఆ అంశాలకు తగిన ప్రాధాన్యం ఎక్కడ?

నామినేషన్ దాఖలు చేయాలంటూ ఎస్పీకి వైయస్సార్ సీపీ అభ్యర్థుల వినతి



ఎంపీ గురుమూర్తి నుంచి నామినేషన్ పత్రాలను పోలీసుల సమక్షంలోనే లాక్కొన్న టీడీపీ రౌడీలు



ఎమ్మార్పల్లి 12వ వార్డులో నామినేషన్ వేయడానికి వెళ్ళిన వైయస్సార్ సీపీ మహిళా అభ్యర్థిపై టీడీపీ మూకల విచక్షణారహిత దాడి.. ఇదంతా చూస్తూ పోలీసులు నవ్వుతున్నారని మహిళ ఆవేదన



బద్వేలు, రాజంపేట, దర్శిలోనూ అదే పరిస్థితి

బద్వేలులో వైయస్ఆర్‌సీపీ అభ్యర్థులు దాఖలు చేసిన నామినేషన్ పత్రాలను కార్యాలయంలోకి చొరబడి చించివేసినట్లు పార్టీ నేతలు తెలిపారు. రాజంపేటలో చైర్మన్ అభ్యర్థి నామినేషన్ వేసి తిరిగి వస్తుండగా ఆమెపై, ఆమె తండ్రిపై దాడి జరిగినట్లు వెల్లడించారు. దర్శిలో వైయస్ఆర్‌సీపీ అభ్యర్థులను నామినేషన్లు వేయకుండా అడ్డుకున్నారని పేర్కొన్నారు. మహిళలు, అభ్యర్థులు, కార్యకర్తలపై దాడులు జరిగిన ఘటనలు ఎన్నికల పారదర్శకతపై ప్రశ్నలు లేవనెత్తుతున్నాయి.


రాజంపేటలో వైఎస్సార్ సీపీ చైర్మన్ అభ్యర్థి నడిగడ్డ రేష్మ పై దాడికి యత్నం



ఎమ్మెల్యే ఆకేపాటి అమర్నాథ్ ఇంటిపై దాడి



బద్వేల్ లో నామినేషన్ పత్రాలను లాక్కెళ్తున్న టీడీపీ ఇంచార్జ్ సూర్యనారాయణరెడ్డి



దర్శిలో వైస్సార్సీపీ అభ్యర్థులపై దాడి చేసి నామినేషన్ పత్రాలు చించివేస్తున్న టీడీపీ గుండాలు



నామినేషన్లు లేని చోట్ల ఏకగ్రీవాలంటూ ప్రచారమా?

- మైదుకూరు మున్సిపాలిటీలో 32 వార్డులకు నాలుగు వార్డుల్లో మాత్రమే వైయస్ఆర్‌సీపీ అభ్యర్థులు నామినేషన్లు దాఖలు చేశారని పార్టీ వర్గాలు తెలిపాయి. బద్వేలులో 40 వార్డుల్లో పలుచోట్ల నామినేషన్లు దాఖలు కాలేదని, గతంలో సమర్పించిన పత్రాలు చించివేసిన ఘటనలు చోటుచేసుకున్నాయని పేర్కొన్నాయి. కమలాపురం, ఎర్రగుంట్లలో చైర్మన్ అభ్యర్థులతో సహా నామినేషన్లు దాఖలు కాలేదని, జమ్మలమడుగులో 32 వార్డులకు 18 చోట్ల మాత్రమే నామినేషన్లు పడ్డాయని వెల్లడించాయి.
- రాజంపేటలో 32 వార్డులకు ఏడు వార్డుల్లో మాత్రమే నామినేషన్లు దాఖలయ్యాయని, చైర్మన్ పదవికి సమర్పించిన పత్రాలను చించివేశారని తెలిపాయి. రాయచోటిలో చైర్మన్ పదవితో సహా 44 స్థానాల్లో నామినేషన్లు దాఖలు కాలేదని, పుంగనూరులో చైర్మన్ పదవితో పాటు 36 వార్డుల్లోనూ నామినేషన్లు వేయనీయలేదని ఆరోపించాయి. దర్శిలో 28 వార్డులకు మూడు చోట్ల మాత్రమే నామినేషన్లు దాఖలయ్యాయని పేర్కొన్నాయి.
- గురజాల, దాచేపల్లి, పిడుగురాళ్లలోనూ చైర్మన్ అభ్యర్థులు నామినేషన్లు వేయలేకపోయారని వైయస్ఆర్‌సీపీ నేతలు వెల్లడించారు. దాచేపల్లిలో చైర్మన్ అభ్యర్థిపై అక్రమ మద్యం కేసు బనాయించి అరెస్టు చేశారని, పిడుగురాళ్లలోనూ అభ్యర్థులను అరెస్టు చేయడంతో హైకోర్టు జోక్యం చేసుకోవాల్సి వచ్చిందని పేర్కొన్నారు. ఈ ప్రాంతాల్లో జరిగిన పరిణామాలపై సమగ్ర విచారణ అవసరం.

ప్రజాస్వామ్యాన్ని ప్రశ్నించాల్సిన పత్రిక.. అధికార పార్టీకి భజన ఎందుకు?

- రాష్ట్రవ్యాప్తంగా వైయస్ఆర్‌సీపీ నేతలు, కార్యకర్తలను గృహనిర్బంధం చేయడం, కేసులు నమోదు చేయడం, నామినేషన్ ప్రక్రియకు అడ్డంకులు సృష్టించడం వంటి ఘటనలు చోటుచేసుకున్నాయని పార్టీ నేతలు పేర్కొంటున్నారు. ఎన్నికల ప్రక్రియలో ప్రతి అభ్యర్థికి సమాన అవకాశం కల్పించాల్సిన బాధ్యత అధికార యంత్రాంగంపై ఉంది. అదే సమయంలో, ప్రజలకు వాస్తవాలను అందించాల్సిన బాధ్యత మీడియాపైనా ఉంది.
- దాడులు, బెదిరింపులు, నామినేషన్ పత్రాల చించివేతలు, అభ్యర్థుల అరెస్టుల వంటి ఘటనలను విస్మరించి, నామినేషన్లు వేయలేని స్థానాల్లోనూ కూటమి ఏకగ్రీవాలంటూ ప్రచారం చేయడం ప్రజలకు పూర్తి చిత్రాన్ని చూపించడంలో విఫలమవడమే. ఈనాడు తన కథనాల్లో ఈ ఘటనలకు తగిన ప్రాధాన్యం ఇచ్చిందా? బాధితుల వాదనలను సమానంగా వినిపించిందా? అధికార యంత్రాంగం పాత్రపై ప్రశ్నించిందా? అన్న ప్రశ్నలకు సమాధానం చెప్పాలి.
- పత్రికా స్వేచ్ఛతో పాటు పత్రికా బాధ్యత కూడా అంతే ముఖ్యం. అధికార పార్టీకి అనుకూలమైన కథనాలకే ప్రాధాన్యం ఇవ్వకుండా, ఎన్నికల ప్రక్రియలో చోటుచేసుకున్న అన్ని ఘటనలను నిష్పక్షపాతంగా వెలుగులోకి తేవాలి. ప్రజాస్వామ్యానికి పునాది అయిన స్వేచ్ఛాయుత ఎన్నికలను కాపాడటంలో మీడియా తన బాధ్యతను నిర్వర్తించాలి.

YSRCP Fact Check

హైకోర్టు తీర్పు ఉన్నా రైతు పొలంలో రోడ్డేసి వైయస్సార్ సీపీపై దుష్ప్రచారమా?


Fake

తిరుపతి జిల్లా పుల్లంపేట మండల పరిధిలోని అనంతసముద్రం గ్రామం నుంచి పాపక్కగారిపల్లె వెళ్లే బీటీ రోడ్డును వైకాపా నాయకులు ట్రాక్టర్ తో ధ్వంసం చేశారు. కూటమి ప్రభుత్వం పల్లెపండగ కార్యక్రమంలో భాగంగా రూ.4.75 కోట్లతో వారం క్రితం అనంతసముద్రం నుంచి పాపక్కగారిపల్లెకు 4 కిలోమీటర్ల మేర రహదారి నిర్మాణం చేపట్టింది.



Fact

1. అన్నమయ్య జిల్లా పుల్లంపేట మండలం అనంతసముద్రం గ్రామంలో రైతుల వ్యవసాయ భూముల మీదుగా రోడ్డు నిర్మాణం చేయడం వివాదాస్పదమైంది.
2. తమ భూముల్లో అనుమతి లేకుండా రోడ్డు నిర్మించేందుకు ప్రయత్నిస్తున్నారని కాశిరెడ్డి సుబ్బ నరసమ్మ, ముద్ద సుజయ ఆంధ్రప్రదేశ్ హైకోర్టును ఆశ్రయించారు.
3. సర్వే నంబర్లు 351/1, 352లో తమ వ్యవసాయ భూములకు భూసేకరణ ప్రక్రియ లేకుండానే రోడ్డు వేయడానికి ప్రయత్నిస్తున్నారని పిటిషన్‌లో పేర్కొన్నారు.
4. కోర్టులో ప్రభుత్వం తరపున చెప్పిందేమిటని చూస్తే... జూలై 3, 2026న WP 7039/2026 కేసులో గ్రామ పంచాయతీ తరపు న్యాయవాది స్పష్టమైన వివరణ ఇచ్చారు.
5. రైతుల భూముల మీదుగా గ్రావెల్ రోడ్డు నిర్మించే ప్రతిపాదన లేదని, సంబంధిత సర్వే నంబర్లలో ఏ నిధులతోనూ రోడ్డు నిర్మించలేదని కోర్టుకు సమర్పించిన లిఖితపూర్వకంగా పేర్కొన్నారు. ఈ విషయాలను నమోదు చేసిన హైకోర్టు పిటిషన్‌ను పరిష్కరించింది.
6. హైకోర్టులో అలాంటి ప్రతిపాదనే లేదని చెప్పినప్పటికీ, అనంతరం తమ భూముల్లో రోడ్డు నిర్మించారని బాధితులు మండిపడుతున్నారు.
7. అదే నిజమైతే, కోర్టుకు ఇచ్చిన వివరణకు విరుద్ధంగా పనులు ఎలా జరిగాయి? ఎవరి ఆదేశాలతో రోడ్డు నిర్మించారు? భూసేకరణ జరిపారా? రైతుల సమ్మతి తీసుకున్నారా? అనే ప్రశ్నలకు ప్రభుత్వం సమాధానం చెప్పాలి.
8. ఆ రైతు భూమిపై హక్కు ఎవరిది? భారత రాజ్యాంగంలోని ఆర్టికల్ 300-A ప్రకారం చట్టబద్ధమైన అధికారం లేకుండా ఒక వ్యక్తిని అతడి ఆస్తి నుంచి వేరు చేయరాదు.
9. అభివృద్ధి పేరుతో రోడ్లు నిర్మించడం ఎంత ముఖ్యమో, రైతుల ఆస్తి హక్కులను పరిరక్షించడం కూడా అంతే ముఖ్యం.
10. ఈ వ్యవహారంలో క్షేత్రస్థాయి సర్వే నిర్వహించి రోడ్డు నిర్మించిన భూమి వివరాలు, పనులకు ఇచ్చిన అనుమతులు, భూసేకరణ పత్రాలను ప్రభుత్వం బహిర్గతం చేయాలి.
11. వాస్తవాలు ఇలా ఉంటే ఈనాడు కుట్రపూరితంగా తప్పుడు వార్తలు రాసి, వాటిని వైయస్సార్ సీపీకి ఆపాదిస్తూ దుర్మార్గంగా వ్యవహరిస్తోంది.



IN THE HIGH COURT OF ANDHRA PRADESH AT AMARAVATI [3327]
(Special Original Jurisdiction)

FRIDAY, THE 3rd DAY OF JULY 2026

PRESENT

THE HONOURABLE SRI JUSTICE K. SREENIVASA REDDY

WRIT PETITION NO: 7039/2026

Between:

1.KASIREDDY SUBBA NARASAMMA,, W/O. VENKATA REDDY, AGED 62 YEARS, OCC CULTIVATION, R/O. NADIMPALLI VILLAGE, PENAGALURU- MANDAL, TIRUPATI DISTRICT, ERSTWHILE KADAPA DISTRICT.

2.MUDDA SUJAYA,, D/O. MUDDA SUBBA REDDY, AGED 28 YEARS, OCC CULTIVATION, R/O. RAJAMPETA TOWN AND MANDAT, KADAPA- DISTRICT.

...PETITIONER(S)

AND

1.THE STATE OF ANDHRA PRADESH, REP.BY ITS PRINCIPAL SECRETARY TO GOVERNMENT, PANCHAYAT RAJ AND RURAL DEVELOPMENT DEPARTMENT, SECRETARIAT, VELAGAPUDI, AMARAVATI, GUNTUR DISTRICT. 522237

2.THE DISTRICT COLLECTOR PANCHAYAT WING, TIRUPATI DISTRICT AT TIRUPATI. 517501

3.THE DISTRICT PANCHAYAT OFFICER, TIRUPATI DISTRICT AT

5

SRK, J
WP.No.7039 of 2026

formation of a gravel road leading to various agricultural fields. Upon the petitioners objecting, the respondent authorities failed to produce any proposal or proceedings authorizing the laying of the road.

4. Learned counsel for Respondent Nos.7 and 8, who were impleaded pursuant to the order dated 22.04.2026 in I.A. Nos.02 and 03 of 2026, submits that they have no objection to the laying of the road, as an existing road already passes through their lands. He further submits that, if the road is laid, they are entitled to compensation in accordance with the Act, 2013.

5. Learned counsel for the petitioners, however, reiterates that no existing road passes through the petitioners' lands.

6. On the other hand, learned Standing Counsel for the Gram Panchayat submits that there is no proposal to lay a gravel road through the petitioners' lands. The written instructions placed before the Court also categorically state that the Gram Panchayat has no proposal to lay a gravel road in Sy.Nos.351/1 and 352 of Ananthasamudhram Village, Pullampeta Mandal, Tirupati District, and that no gravel road has been formed in the said survey numbers under any funding source.

7. Recording the said submission, the Writ Petition is disposed of. There shall be no order as to costs.

As a sequel thereto, the miscellaneous applications, if any, pending in this Writ Petition, shall stand closed.

JUSTICE K. SREENIVASA REDDY



కడప జిల్లాలో నామినేషన్ల అల్లర్లపై వెయ్యి మందిపై కేసులు!

- పులివెందులలో ఎంపీ వైయస్ అవినాష్‌రెడ్డితో పాటు మరో 500 మందిపై కేసులు
- పోలీసుల కాల్పులు, స్టన్ షెల్స్, స్మోక్ షెల్స్ ప్రయోగంపై సంచలన వివరాలు

వైయస్ఆర్ కడప జిల్లా: స్థానిక సంస్థల ఎన్నికల నామినేషన్ల సందర్భంగా చోటుచేసుకున్న అల్లర్లపై పోలీసులు భారీగా కేసులు నమోదు చేసినట్లు మహానాడు మీడియా కథనం వెల్లడించింది. జిల్లావ్యాప్తంగా సుమారు వెయ్యి మందిపై కేసులు నమోదు కాగా, పులివెందులలో ఎంపీ వైయస్ అవినాష్‌రెడ్డితో పాటు మరో 500 మందిపై కేసులు పెట్టినట్లు పేర్కొంది. పోలీసులపై రాళ్లు రువ్విన వైయస్ఆర్‌సీపీ శ్రేణులపై నాన్ బెయిలబుల్ కేసులు నమోదు చేసినట్లు తెలిపింది.

పులివెందులలో కాల్పులపై సంచలన వివరాలు

పులివెందులలో అదనపు ఎస్పీ ఆదేశాలతోనే వైయస్ఆర్‌సీపీ నేతలపై కాల్పులు జరిగినట్లు ఆ కథనం పేర్కొంది. పులివెందుల ఎస్‌డీపీఓ పిస్టల్‌తో 8 రౌండ్లు, సీఐ పురుషోత్తం రాజు పిస్టల్‌తో 10 రౌండ్లు, తొండూరు ఎస్ఐ పిస్టల్‌తో 8 రౌండ్లు కాల్పులు జరిపినట్లు తెలిపింది. ఏకే47తో కానిస్టేబుల్ భాస్కర్ 7 రౌండ్లు, కానిస్టేబుల్ రవికుమార్ నాయక్ 4 రౌండ్లు కాల్పులు జరిపినట్లు పేర్కొంది. అదనపు ఎస్పీ గన్‌మెన్ సీఆర్ రామలింగాచారి కూడా కాల్పులు జరిపినట్లు కథనం వెల్లడించింది.

స్టన్ షెల్స్, స్మోక్ షెల్స్ ప్రయోగం

పులివెందులలో వజ్ర వాహనం ద్వారా 20 స్టన్ షెల్స్, 40 స్మోక్ షెల్స్ ప్రయోగించినట్లు మహానాడు మీడియా కథనం పేర్కొంది. గ్యాస్ గన్‌తో మరో మూడు స్టన్ షెల్స్ ప్రయోగించినట్లు తెలిపింది. అలాగే వైయస్ఆర్‌సీపీ నేతలపై ఏడు హ్యాండ్ గ్రెనేడ్లు విసిరినట్లు సంచలన వివరాలను వెల్లడించింది.

టీడీపీ నుంచి వైయస్ఆర్‌సీపీలోకి భారీగా చేరికలు

బుర్రా మధుసూదన్ యాదవ్ సమక్షంలో మొగిలిచర్లకు చెందిన పలు కుటుంబాలు పార్టీలో చేరిక



కందుకూరు: వైయస్ఆర్‌సీపీ ఆశయాలు, సిద్ధాంతాలు, వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అమలు చేసిన సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలపై నమ్మకంతో తెలుగుదేశం పార్టీకి చెందిన పలు కుటుంబాలు వైయస్ఆర్‌సీపీలో చేరాయి. కందుకూరు నియోజకవర్గం లింగసముద్రం మండలం మొగిలిచర్ల గ్రామంలో సొసైటీ సభ్యుడు బండి రమణారెడ్డి ఆధ్వర్యంలో ఈ చేరికలు జరిగాయి. నియోజకవర్గ ఇన్‌చార్జి బుర్రా మధుసూదన్ యాదవ్ వారికి పార్టీ కండువాలు కప్పి సాదరంగా ఆహ్వానించారు. పార్టీ కోసం, ప్రజాసేవ కోసం పనిచేసే ప్రతి ఒక్కరికీ వైయస్ఆర్‌సీపీలో ఎప్పుడూ స్వాగతం ఉంటుందని బుర్రా మధుసూదన్ యాదవ్ తెలిపారు.

కుప్పంలో టీడీపీ దౌర్జన్యం.. వైయస్ఆర్‌సీపీ చైర్మన్ అభ్యర్థి కిడ్నాప్!

- ఎమ్మెల్సీ భరత్ ఇంటిపై దాడి.. ప్యాలెస్ రోడ్డులో ఉద్రిక్తత
- 11, 20వ వార్డు అభ్యర్థులపై దాడి.. తలకు తీవ్ర గాయాలు
- మున్సిపల్ కార్యాలయం వద్ద 3 వేల మందికి పైగా టీడీపీ శ్రేణుల మోహరింపు



చిత్తూరు జిల్లా : కుప్పం మున్సిపాలిటీ ఎన్నికల సందర్భంగా తీవ్ర ఉద్రిక్తత నెలకొంది. వైయస్ఆర్‌సీపీ చైర్మన్ అభ్యర్థి విజయ్ కుమార్‌ను టీడీపీ శ్రేణులు కారులో కిడ్నాప్ చేసినట్లు ఆరోపణలు వెల్లువెత్తాయి. డీకేపల్లి నివాసం నుంచి వస్తున్న సమయంలో ఆయనను అడ్డుకుని తీసుకెళ్లినట్లు సమాచారం. తన భర్తకు ప్రాణహాని ఉందంటూ విజయ్ కుమార్ భార్య పావని కన్నీటి పర్యంతమైనట్లు పార్టీ వర్గాలు తెలిపాయి.

ఎమ్మెల్సీ భరత్ ఇంటిపై దాడి

కుప్పం నియోజకవర్గ వైయస్ఆర్‌సీపీ ఇన్‌చార్జి, ఎమ్మెల్సీ భరత్ ఇంటిపై టీడీపీ శ్రేణులు దాడికి పాల్పడ్డాయని ఆరోపణలు వచ్చాయి. ప్యాలెస్ రోడ్డులోని ఆయన నివాసాన్ని చుట్టుముట్టినట్లు సమాచారం. మున్సిపల్ కార్యాలయంలోకి వైయస్ఆర్‌సీపీ అభ్యర్థులు ప్రవేశించకుండా 3 వేల మందికి పైగా టీడీపీ శ్రేణులు మోహరించాయని పార్టీ వర్గాలు ఆరోపించాయి.

11, 20వ వార్డు అభ్యర్థులపై దాడి

కుప్పం మున్సిపాలిటీలో 11వ వార్డు అభ్యర్థి జయశంకర్, 20వ వార్డు అభ్యర్థి జయంత్‌పై దాడి జరిగినట్లు సమాచారం. ఈ ఘటనలో వారి తలకు తీవ్ర గాయాలై రక్తస్రావం కావడంతో ఆస్పత్రికి తరలించినట్లు పార్టీ వర్గాలు తెలిపాయి.

అభ్యర్థులకు రక్షణ కల్పించాలి

చైర్మన్ అభ్యర్థి కిడ్నాప్, ఎమ్మెల్సీ భరత్ నివాసంపై దాడి, వార్డు అభ్యర్థులపై దాడి ఘటనలతో కుప్పంలో ఉద్రిక్త పరిస్థితులు నెలకొన్నాయి. ఈ ఘటనలపై సమగ్ర విచారణ జరిపి, బాధ్యులపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని, కిడ్నాప్ ఆరోపణలపై తక్షణమే స్పందించి విజయ్‌కుమార్ ఆచూకీ వెల్లడించాలని, ఎన్నికల్లో పోటీ చేస్తున్న అభ్యర్థులకు రక్షణ కల్పించాలని వైయస్ఆర్‌సీపీ శ్రేణులు కోరుతున్నాయి.

ప్రొద్దుటూరులో పచ్చనేతల అరాచకం



- స్క్రూటినీలో వైయస్ఆర్‌సీపీ అభ్యర్థుల నామినేషన్ పత్రాలు చించివేత!
- మున్సిపల్ కార్యాలయం ఎదుట రాచమల్లు శివప్రసాద్‌రెడ్డి బైఠాయింపు

వైయస్సార్ జిల్లా: ప్రొద్దుటూరు మున్సిపల్ కార్యాలయం వద్ద నామినేషన్ల పరిశీలన సందర్భంగా తీవ్ర ఉద్రిక్తత చోటుచేసుకుంది. వైయస్ఆర్‌సీపీ చైర్మన్ అభ్యర్థి పోరెడ్డి నరసింహారెడ్డి నామినేషన్ పత్రాలను టీడీపీ నాయకులు, అల్లరి మూకలు లాక్కొని చించివేశారని వైయస్ఆర్‌సీపీ శ్రేణులు ఆరోపించాయి. స్క్రూటినీ ప్రక్రియలో పాల్గొనేందుకు వెళ్తున్న వైయస్ఆర్‌సీపీ అభ్యర్థు లను పోలీసులు అడ్డుకోవడంతో వాగ్వాదం చోటుచేసుకుంది.

కార్యకర్తపై లాఠీచార్జి.. కంటికి తీవ్ర గాయం : వైయస్ఆర్‌సీపీ కార్యకర్తలపై పోలీసులు లాఠీచార్జి చేయడంతో రాజశేఖర్ అనే కార్యకర్తకు కంటి వద్ద తీవ్ర గాయమైందని పార్టీ వర్గాలు తెలిపాయి. నామినేషన్ పత్రాలను లాక్కొని చించివేయడం, అభ్యర్థులను అడ్డుకోవడం, కార్యకర్తలపై లాఠీచార్జి చేయడంపై వైయస్ఆర్‌సీపీ నేతలు ఆగ్రహం వ్యక్తం చేశారు.

మున్సిపల్ కార్యాలయం ఎదుట నిరసన : ఈ ఘటనను నిరసిస్తూ మాజీ ఎమ్మెల్యే రాచమల్లు శివప్రసాద్‌రెడ్డి, చైర్మన్ అభ్యర్థి పోరెడ్డి నరసింహారెడ్డి మున్సిపల్ కార్యాలయం ఎదుట బైఠాయించారు. పెద్ద సంఖ్యలో వైయస్ఆర్‌సీపీ కార్యకర్తలు అక్కడికి చేరుకోవడంతో ఉద్రిక్తత మరింత పెరిగింది. నామినేషన్ పత్రాలు చించివేసిన ఘటనపై సమగ్ర విచారణ జరిపి బాధ్యులపై చర్యలు తీసుకోవాలని, గాయపడిన కార్యకర్తకు న్యాయం చేయాలని, అభ్యర్థులకు ఎన్నికల ప్రక్రియలో స్వేచ్ఛగా పాల్గొనే అవకాశం కల్పించాలని వైయస్ఆర్‌సీపీ శ్రేణులు కోరాయి.



గన్నవరంలో వైయస్ఆర్‌సీపీలోకి భారీ చేరికలు

కృష్ణా జిల్లా: గన్నవరం నియోజకవర్గంలో వైయస్ఆర్‌సీపీకి ప్రజాదరణ పెరుగుతున్న నేపథ్యంలో గన్నవరం మండలం సూరంపల్లి పంచాయతీ పరిధిలోని రామచంద్రపురం గ్రామంలో టీడీపీకి చెందిన 30 మందికి పైగా నాయకులు, కార్యకర్తలు వైయస్ఆర్‌సీపీలో చేరారు. టీడీపీ మాజీ వార్డు సభ్యుడు పెద్దపూడి సుధాకర్‌తో పాటు శోభనాద్రి, కిషోర్, రాజారవీంద్ర, వారి అనుచరులు వైయస్ఆర్‌సీపీ తీర్థం పుచ్చుకున్నారు. గ్రామ పార్టీ అధ్యక్షుడు సర్నాల రాంబాబు, వైయస్ఆర్‌సీపీ నాయకులు కాజా సుబ్బారావు, సర్నాల లక్ష్మణ్ రావు, కూరాకుల కోటేశ్వరరావు అధ్వర్యంలో ఈ చేరికలు జరిగాయి. ఈ సందర్భంగా గన్నవరం నియోజకవర్గ వైయస్ఆర్‌సీపీ సమన్వయకర్త డాక్టర్ వల్లభనేని వంశీ పార్టీకి కండువాలు కప్పి కొత్తగా చేరిన వారిని సాదరంగా పార్టీలోకి ఆహ్వానించారు. రామచంద్రపురం గ్రామంలో టీడీపీ నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో వైయస్ఆర్‌సీపీలో చేరడం నియోజకవర్గంలో పార్టీకి పెరుగుతున్న ఆదరణకు నిదర్శనంగా నిలిచింది.

Social Buzz









వైయస్ జగన్‌కు అమ్మవారి ఆశీస్సులు ఉండాలి

- **మహార్నవమి పర్వదినం సందర్భంగా మాజీ ఎమ్మెల్యే మల్లాది విష్ణు ప్రత్యేక పూజలు**



విజయవాడ: మాజీముఖ్యమంత్రి,వైయస్ఆర్‌సీపీ అధినేత వైయస్ జగన్‌మోహన్‌రెడ్డిపై దుర్గమ్మ ఆశీస్సులు ఎల్లప్పుడూ ఉండాలని మాజీ ఎమ్మెల్యే మల్లాది విష్ణు ప్రార్థించారు. ఆయన ద్వారా రాష్ట్రంలోని పేద, బడుగు, బలహీన వర్గాల ప్రజలకు నిరంతరం మేలు జరిగేలా అమ్మవారు ఆశీర్వదించాలని కోరుకున్నారు. శ్రీ దుర్గా మల్లేశ్వర స్వామి వార్ల శరన్నవరాత్రి మహోత్సవాల్లో భాగంగా మహార్నవమి పర్వదినాన్ని పురస్కరించుకుని మాజీ ఎమ్మెల్యే మల్లాది విష్ణు తన స్వగృహంలో వేద పండితులు, ఘనాపాఠీలకు ఘనంగా సత్కార కార్యక్రమం నిర్వహించారు.మల్లాది బాలా త్రిపుర సుందరమ్మ - మల్లాది వెంకట సుబ్బారావు ఛారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు.

40 ఏళ్లుగా కొనసాగుతున్న సంప్రదాయం

దాదాపు 40 సంవత్సరాలుగా తమ స్వగృహంలో దసరా సందర్భంగా వేద పండితులను, వేద పురుషులను సత్కరించడం ఆనవాయితీగా కొనసాగుతోందని మల్లాది విష్ణు తెలిపారు. ఈ ఏడాది కూడా సుమారు 50 మంది ఘనాపాఠీలు, వేద పండితులను ఘనంగా సత్కరించినట్లు పేర్కొన్నారు. వేదం అమ్మవారికి అత్యంత ప్రీతిపాత్రమైనదని, వేదం ఉన్నచోట అమ్మవారు కొలువై ఉంటారని మల్లాది విష్ణు అన్నారు. వేద పండితులను గౌరవించడం ద్వారా అమ్మవారి ఆశీస్సులు అందరికీ లభిస్తాయని విశ్వసిస్తున్నట్లు తెలిపారు.

రాష్ట్ర ప్రజలంతా సుఖసంతోషాలతో ఉండాలి

కనకదుర్గమ్మ ఆశీస్సులు రాష్ట్ర ప్రజలందరిపై ఉండాలని, ప్రజలంతా సుఖసంతోషాలతో వర్ధిల్లాలని మల్లాది విష్ణు ఆకాంక్షించారు. రాష్ట్రంలో పాడిపంటలు సమృద్ధిగా పండాలని, ఎల్‌నినో వంటి ప్రకృతి వైపరీత్యాల ప్రభావం లేకుండా రాష్ట్రానికి మేలు జరగాలని అమ్మవారిని ప్రార్థించినట్లు తెలిపారు. ఈ సందర్భంగా విజయవాడ సెంట్రల్ నియోజకవర్గ ప్రజలతో పాటు రాష్ట్ర ప్రజలందరికీ విజయదశమి, దసరా పండుగ శుభాకాంక్షలు తెలియజేశారు.

వైయస్ జగన్ దసరా శుభాకాంక్షలు



తాడేపల్లి: విజయదశమి పండగను పురస్కరించుకుని రెండు తెలుగు రాష్ట్రాల ప్రజలకు, ప్రపంచ వ్యాప్తంగా ఉన్న తెలుగు వారందరికీ మాజీ ముఖ్యమంత్రి, వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు వైయస్ జగన్‌మోహన్‌రెడ్డి దసరా శుభాకాంక్షలు తెలిపారు. లోక కంటకుడైన మహిషాసురుడిని జగన్మాత సంహరించినందుకు, చెడుపై మంచి, దుష్ట శక్తులపై దైవ శక్తుల విజయానికి ప్రతీకగా జరుపుకునే పండగే విజయదశమి అని ఆయన పేర్కన్నారు. చెడు ఎంత దుర్మార్గమైనదైనా, ఎంత శక్తిమంతమైనదైనా అంతిమ విజయం మంచినే వరిస్తుందని ఆయన తెలిపారు. ఆ జగన్మాత ఆశీస్సులతో రాష్ట్ర ప్రజలంతా సుఖ శాంతులతో, సిరి సంపదలతో తులతూగాలని, రాష్ట్రంలోని ప్రతి ఒక్క కుటుంబానికి విజయాలు సిద్ధించాలని, ఆ కనకదుర్గమ్మవారి దీవెనలు, ఆశీస్సులు ప్రతి ఒక్కరిపై ఉండాలని వైయస్ జగన్ ఆకాంక్షించారు.

దాడులకు భయపడం.. ప్రజాక్షేత్రంలోనే ఎదుర్కొని గుణపాఠం చెబుతాం

- **వైయస్ఆర్‌సీపీ కార్యకర్త దామును పరామర్శించిన మాజీ ఎమ్మెల్యే డాక్టర్ సునీల్‌కుమార్**



చిత్తూరు జిల్లా: పూతలపట్టు నియోజకవర్గం యాదమరి మండలం గొందివాల్లూరులో దాడిలో గాయపడిన వైయస్ఆర్‌సీపీ కార్యకర్త దామును ఆ పార్టీ నియోజకవర్గ సమన్వయకర్త, మాజీ ఎమ్మెల్యే డాక్టర్ సునీల్‌కుమార్ ఆదివారం చిత్తూరు ప్రభుత్వాసుపత్రిలో పరామర్శించారు. మండల కన్వీనర్ ధనుంజయరెడ్డితో కలిసి దాము ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. బాధితుడి కుటుంబ సభ్యులకు ధైర్యం చెబుతూ, పార్టీ అన్ని విధాలా అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు. అనంతరం మీడియాతో మాట్లాడిన డాక్టర్ సునీల్‌కుమార్.. స్థానిక సంస్థల ఎన్నికల నేపథ్యంలో అలజడి సృష్టించి, ఓటర్లను భయభ్రాంతులకు గురిచేయాలనే ఉద్దేశంతో కూటమి నాయకులు కుట్రలు, పన్నాగాలకు పాల్పడుతున్నారని విమర్శించారు. ఇలాంటి దాడులకు వైయస్ఆర్‌సీపీ కార్యకర్తలు ఎవరూ భయపడరని స్పష్టం చేశారు. ప్రజాక్షేత్రంలోనే ఈ అరాచకాలను ఎదుర్కొని, ప్రజాస్వామ్య పద్ధతిలో తగిన గుణపాఠం చెబుతామని హెచ్చరించారు.

నామినేషన్లు వేయించలేని దుస్థితిలో పోలీస్ వ్యవస్థ

- **దర్శిలో నామినేషన్లు అడ్డుకున్న పోలీసుల తీరు సిగ్గుచేటు**
- **నామినేషన్లు వేయనీయకుండా ఎన్నికలు నిర్వహించడం దేనికి?**
- **సూటిగా ప్రశ్నించిన బూచేపల్లి శివప్రసాదరెడ్డి**



ఒంగోలు: వెన్నుపోటు పార్టీ కూటమి ప్రభుత్వ అరాచక పాలనలో రాష్ట్రంలో ప్రజాస్వామ్యం పూర్తిగా ఖూనీ అవుతోందని, ఒక అభ్యర్థికి రక్షణ కల్పించి నామినేషన్ వేయించలేని స్థితిలో పోలీసు వ్యవస్థ ఉండటం సిగ్గుచేటని ప్రకాశం జిల్లా వైఎస్సార్‌సీపీ అధ్యక్షుడు, ఎమ్మెల్యే బూచేపల్లి శివప్రసాదరెడ్డి ధ్వజమెత్తారు. ఎన్నికలు సజావుగా జరిగితే కూటమి ప్రభుత్వం అన్ని చోట్లా ఓడిపోతుందనే భయంతోనే వైఎస్సార్‌సీపీ అభ్యర్థులను అడ్డుకుంటున్నారని ఆయన ఆరోపించారు. ప్రజా వ్యతిరేకతను ఎదుర్కోలేక చంద్రబాబు ప్రభుత్వం పోలీసు వ్యవస్థను ఉపయోగించి వైఎస్సార్‌సీపీ కార్యకర్తలను, ఇన్‌చార్జ్‌లను కట్టడి చేస్తూ సీట్లను బలవంతంగా కైవసం చేసుకోవాలని చూస్తోందని తెలిపారు.

దర్శి మున్సిపాలిటీలో అక్టోబర్ 17న నామినేషన్లు వేయడానికి వెళ్లిన తమ అభ్యర్థులపై దాడి చేసి, నామినేషన్ పత్రాలను చించివేసి అడ్డుకున్నారని బూచేపల్లి శివప్రసాదరెడ్డి వెల్లడించారు. అక్కడ పోలీస్ ఉన్నతాధికారులు ఉన్నా, అభ్యర్థులకు నామినేషన్ వేసే అవకాశం కల్పించకపోవడం ప్రజాస్వామ్యానికి విరుద్ధమని గుర్తు చేశారు. అభ్యర్థులను ఆర్ఓ దగ్గరకు తీసుకెళ్లి నామినేషన్లు వేయిస్తామని పోలీసులు నమ్మించి మోసం చేశారని.. చివరకు తనను హౌస్ అరెస్టు చేశారని ఒంగోలులోని పార్టీ కార్యాలయంలో మీడియాతో మాట్లాడిన బూచేపల్లి శివప్రసాదరెడ్డి తెలిపారు.ప్రెస్‌మీట్‌లో బూచేపల్లి శివప్రసాదరెడ్డి ఇంకా ఏం మాట్లాడారంటే..:

దర్శి డీఎస్పీ తీరు అత్యంత అమానుషం:

దర్శిలో వైఎస్సార్‌సీపీ అభ్యర్థులను నామినేషన్లు వేయకుండా అడ్డుకోవడమే కాకుండా, మా పార్టీ కార్యకర్తలపై లాఠీచార్జి చేసి భయభ్రాంతులకు గురి చేశారు. దర్శి డీఎస్పీ వ్యవహరించిన తీరు అత్యంత అమానుషం. అభ్యర్థులకు రక్షణ కల్పించి నామినేషన్ కార్యాలయానికి తీసుకెళ్లి నామినేషన్లు వేయిస్తామని పోలీసులు మమ్మల్ని నమ్మించి చివరకు మోసం చేశారు. రాబోయే ఎంపీటీసీ, జెడ్పీటీసీ ఎన్నికలను దృష్టిలో పెట్టుకుని స్థానికంగా లేని వ్యక్తులపై కేసులు బనాయిస్తూ ప్రతిపక్ష అభ్యర్థులను భయభ్రాంతులకు గురి చేస్తున్నారు. నామినేషన్లతో సంబంధం లేని పోసిం మధుసూదన్‌రెడ్డితో పాటు, అమెరికా నుంచి వచ్చిన గూడ శ్రీధర్‌రెడ్డి సహా, ఎడమగండి గోపీనాథ్‌రెడ్డి, చింతలపూడి శ్రీనివాసరెడ్డి, బత్తుల వెంకటేశ్వర్లు, బండి గోపాల్‌రెడ్డి తదితరులపై అక్రమ కేసులు పెట్టి భయపెట్టాలని చూస్తున్నారు. ముఖ్యంగా ఎంపీటీసీ ఎన్నికల్లో పోటీ చేస్తారనే భయంతో, ఘటన జరిగిన సమయంలో అక్కడ లేని గూడ శ్రీధర్‌రెడ్డిపై కూడా కేసు నమోదు చేశారు. కనిగిరిలోనూ నామినేషన్ల పరిశీలన సమయంలో మా అభ్యర్థులను, వారి పత్రాలను అడ్డుకుంటున్న టీడీపీ వర్గాలు, పోలీసుల తీరును తీవ్రంగా ఖండిస్తున్నాం. భవిష్యత్తులో జరిగే ఎంపీటీసీ, జెడ్పీటీసీ, సర్పంచ్ ఎన్నికల్లో వైఎస్సార్‌సీపీ శ్రేణులు వెనక్కి తగ్గవు. ఎన్ని అడ్డంకులు సృష్టించినా ధైర్యంగా ఎదుర్కొని ప్రజాస్వామ్యబద్ధంగా పోరాడతాం.

నంద్యాల మున్సిపల్ కార్యాలయంలో టీడీపీ నేతల హంగామా

- **మాజీ ఎమ్మెల్యే శిల్పా రవిచంద్ర కిషోర్‌రెడ్డిపై దాడికి యత్నం**



నంద్యాల: స్థానిక మున్సిపల్ కార్యాలయంలో నామినేషన్ల పరిశీలన సందర్భంగా తీవ్ర ఉద్రిక్తత చోటుచేసుకుంది. అధికార టీడీపీ నాయకులు, కార్యకర్తలు వైయస్ఆర్‌సీపీ అభ్యర్థులపై దాడికి యత్నించారు.టీడీపీ శ్రేణులు స్ట్రూటినీ జరుగుతున్న కార్యాలయంలోకి చొచ్చుకెళ్లి వైయస్ఆర్‌సీపీ కౌన్సిలర్ అభ్యర్థుల నామినేషన్ పత్రాలను లాక్కునేందుకు ప్రయత్నం చేశారు.

ఎంపీ శబరి హంగామా

మున్సిపల్ కార్యాలయంలోకి వచ్చిన నంద్యాల ఎంపీ శబరి, టీడీపీ నేత ఏవీ సుబ్బారెడ్డి హంగామా సృష్టించినట్లు వైయస్ఆర్‌సీపీ వర్గాలు పేర్కొన్నాయి. అడ్డుకునేందుకు ప్రయత్నించిన పోలీసులపైనా టీడీపీ నాయకులు, కార్యకర్తలు దౌర్జన్యానికి దిగారు. ఈ ఘటన గురించి తెలుసుకున్న వైయస్ఆర్‌సీపీ మాజీ ఎమ్మెల్యే శిల్పా రవిచంద్ర కిషోర్‌రెడ్డి మున్సిపల్ కార్యాలయానికి చేరుకున్నారు. ఈ సందర్భంగా ఆయనపై కూడా టీడీపీ శ్రేణులు దాడికి యత్నించారు. నామినేషన్ల పరిశీలన కేంద్రంలో చోటుచేసుకున్న పరిణామాలతో అక్కడ ఉద్రిక్త పరిస్థితులు నెలకొన్నాయి. వైయస్ఆర్‌సీపీ అభ్యర్థులకు అండగా నిలిచిన న్యాయవాది ఫణీంద్ర శర్మపై టీడీపీ శ్రేణులు దాడికి పాల్పడ్డాయి. నామినేషన్ల పరిశీలనను ప్రశాంతంగా, నిబంధనల ప్రకారం నిర్వహించాలని, అభ్యర్థుల పత్రాలకు రక్షణ కల్పించాలని, దాడులకు పాల్పడిన వారిపై విచారణ జరిపి చర్యలు తీసుకోవాలని వైయస్ఆర్‌సీపీ శ్రేణులు కోరుతున్నాయి.

ఆత్మకూరులో నామినేషన్ల పరిశీలన వేళ ఉద్రిక్తత

- **వైయస్ఆర్‌సీపీ చైర్మన్ అభ్యర్థి డాక్టర్ ప్రియాంక నామినేషన్ పత్రాలు చించివేత**
- **మాజీ ఎమ్మెల్యే శిల్పా చక్రపాణి రెడ్డి ఆందోళన**



నంద్యాల జిల్లా : ఆత్మకూరు మున్సిపల్ కార్యాలయం వద్ద నామినేషన్ల పరిశీలన సందర్భంగా తీవ్ర ఉద్రిక్తత నెలకొంది. వైయస్ఆర్‌సీపీ చైర్మన్ అభ్యర్థి డాక్టర్ ప్రియాంక నామినేషన్ పత్రాలను టీడీపీ నాయకుడు యుగంధర్‌రెడ్డి చించివేశారు. ఈ ఘటనపై ఆగ్రహం వ్యక్తం చేసిన శ్రీశైలం మాజీ ఎమ్మెల్యే శిల్పా చక్రపాణి రెడ్డి మున్సిపల్ కార్యాలయం వద్దకు చేరుకుని ఆందోళన చేపట్టారు. ఈ క్రమంలో శిల్పా చక్రపాణి రెడ్డి వర్గీయులకు, పోలీసులకు మధ్య తోపులాట చోటుచేసుకుని పరిస్థితి ఉద్రిక్తంగా మారింది. మాజీ ఎమ్మెల్యేపై దాడికి ప్రయత్నించారని వైయస్ఆర్‌సీపీ శ్రేణులు పేర్కొన్నాయి. నామినేషన్ల పరిశీలన సమయంలో దాడులకు దిగడం, చైర్మన్ అభ్యర్థి నామినేషన్ పత్రాలను చించివేయడం ప్రజాస్వామ్య ప్రక్రియకు విరుద్ధమని ఆగ్రహం వ్యక్తం చేశాయి. ఈ ఘటనతో ఆత్మకూరు పట్టణ ప్రజల్లో భయాందోళనలు నెలకొన్నాయి. ఘటనపై మాజీ ఎమ్మెల్యే శిల్పా చక్రపాణి రెడ్డి జిల్లా కలెక్టర్‌కు ఫిర్యాదు చేశారు. నామినేషన్ల పరిశీలనను నిష్పాక్షికంగా నిర్వహించి, బాధ్యులపై చర్యలు తీసుకోవాలని కోరారు.

బ్యాలెట్‌పై బాబుకు నమ్మకం లేదు.. బుల్లెట్లపైనే ఆశలు!

- అలాంటప్పుడు ఎన్నికలు ఎందుకు?
- ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేస్తున్న కూటమి ప్రభుత్వం
- టీడీపీ శ్రేణుల దాడులకు పోలీసులు వత్తాసు పలుకుతున్నారు
- నామినేషన్ కేంద్రాల్లోనే పత్రాలు చించివేత.. పోలీసులే అభ్యర్థుల పత్రాలు లాక్కున్న ఘటనలు.
- ఎంపీలు మిథున్‌రెడ్డి, గురుమూర్తి, అవినాష్‌రెడ్డిపై దాడుల వీడియోలను ఎస్ఈసీకి అందజేశాం.
- కుప్పంలో వైయస్ఆర్‌సీపీ అభ్యర్థి విజయ్‌కుమార్ కిడ్నాప్.. ఆచూకీపై చర్యలు తీసుకోవాలి.
- అక్రమాలు జరిగిన 22 ప్రాంతాల్లో నామినేషన్ల ప్రక్రియను తిరిగి నిర్వహించాలి లేదా ఎన్నికలను వాయిదా వేయాలి.
- సీసీ కెమెరాలు, వెబ్‌కాస్టింగ్ ఏర్పాటు చేసి ఎన్నికలను పారదర్శకంగా నిర్వహించాలి. : ఎమ్మెల్సీ లేళ్ల అప్పిరెడ్డి డిమాండ్



విజయవాడ: స్థానిక సంస్థల ఎన్నికల్లో ప్రజాస్వామ్యబద్ధంగా గెలవాల్సిన కూటమి ప్రభుత్వం, అధికార బలాన్ని అడ్డుపెట్టుకుని వైయస్ఆర్‌సీపీ అభ్యర్థుల నామినేషన్లను అడ్డుకుంటోందని వైయస్ఆర్‌సీపీ ప్రధాన కార్యదర్శి, ఎమ్మెల్సీ లేళ్ల అప్పిరెడ్డి మండిపడ్డారు. చంద్రబాబుకు బ్యాలెట్‌పై నమ్మకం లేక బుల్లెట్లనే నమ్ముకున్నారని, అలాంటప్పుడు ఎన్నికలు ఎందుకు నిర్వహిస్తున్నారని ప్రశ్నించారు. ప్రజాస్వామ్యబద్ధంగా ఎన్నికలు నిర్వహించలేని ప్రభుత్వం ప్రజల తీర్పును ఎలా గౌరవిస్తుందని నిలదీశారు. రాష్ట్రంలో స్థానిక సంస్థల ఎన్నికల నామినేషన్లు, పరిశీలన ప్రక్రియ సందర్భంగా అధికార పార్టీ నేతలు అడ్డంకులు సృష్టిస్తున్నారని, వారికి పోలీసులు వత్తాసు పలుకుతున్నారని వైయస్ఆర్‌సీపీ నేతలు రాష్ట్ర ఎన్నికల సంఘానికి ఫిర్యాదు చేశారు. ఈ మేరకు పార్టీ ఎమ్మెల్సీ లేళ్ల అప్పిరెడ్డి, మాజీ ఎమ్మెల్యే టీజేఆర్ సుధాకర్‌బాబు, నారాయణమూర్తి తదితరులు రాష్ట్ర ఎన్నికల కమిషనర్‌ను కలిసి వినతిపత్రంతో పాటు వీడియోలు, ఇతర సాక్ష్యాధారాలను పెన్‌డ్రైవ్‌లో అందజేశారు. అనంతరం ఎన్నికల కమిషనర్ కార్యాలయం వద్ద లేళ్ల అప్పిరెడ్డి మీడియాతో మాట్లాడారు.

మీడియాతో లేళ్ల అప్పిరెడ్డి ఏమన్నారంటే..

స్క్రూటినీ సమయంలో నామినేషన్ ఎస్ఈసీ తగిన నిర్ణయం తీసుకోవాలి

నామినేషన్లను అడ్డుకున్న, దాడులు జరిగిన 22 ప్రాంతాల్లో నామినేషన్ల ప్రక్రియను తిరిగి నిర్వహించాలా,ఎన్నికలనువాయిదావేయాలా అనే అంశంపై ఎస్ఈసీ తగిన నిర్ణయం తీసుకోవాలి. తిరుపతి మేయర్ అభ్యర్థి వాసు యాదవ్ సమర్పించిన బీసీ ధ్రువపత్రాలను నిబంధనల ప్రకారం పరిశీలించాలి. ఎలాంటి ఒత్తిళ్లకు తలొగ్గకుండా, నిబంధనల మేరకే నామినేషన్‌పై నిర్ణయం తీసుకోవాలి.

ఎన్నికలు బ్యాలెట్‌తో జరగాలి.. బుల్లెట్లతో కాదు

- ప్రజాస్వామ్యంలో ప్రజల ఓట్లతో గెలవాలి. ప్రజలకు చేసిన పనులను వివరించి వారి మద్దతు పొందాలి. పోలీసులను అడ్డుపెట్టుకుని అభ్యర్థులను అడ్డుకోవడం, దాడులతో భయపెట్టడం ప్రజాస్వామ్యానికి విరుద్ధం. ఎన్నికలు బుల్లెట్లతో కాదు.. బ్యాలెట్‌తో జరగాలి. అధికార బలంతో కాకుండా ప్రజాబలంతో గెలవాలి.
- రాష్ట్ర ఎన్నికల కమిషన్ ఇప్పటికైనా మేల్కొని నామినేషన్ల అడ్డగింతలు, దాడులపై విచారణ జరిపి బాధ్యులపై చర్యలు తీసుకోవాలి. రాబోయే ఎంపీటీసీ, జెడ్పీటీసీ తదితర స్థానిక సంస్థల ఎన్నికల్లో ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా చూడాలి. ప్రతి అభ్యర్థికి నామినేషన్ దాఖలు చేసే అవకాశం కల్పించి, ఎన్నికలు స్వేచ్ఛగా, నిష్పక్షపాతంగా జరిగేలా చర్యలు తీసుకోవాలి" అని లేళ్ల అప్పిరెడ్డి స్పష్టం చేశారు.

కేంద్రాల్లోనే పత్రాల చించివేత

నంద్యాల జిల్లా ఆత్మకూరు, కనిగిరి నామినేషన్ కేంద్రాల్లోనే పత్రాలు చించివేసిన ఘటనలు జరిగాయి. పాడ్దుటూరులో దాడులు జరిగాయి. కుప్పంలో వైయస్ఆర్‌సీపీ మున్సిపల్ అభ్యర్థి విజయ్‌కుమార్ కిడ్నాప్ చేశారు. ఆయన ఆచూకీ తెలియక కుటుంబ సభ్యులు ఆందోళన చెందుతున్నారు. ఈ ఘటనలపై సమగ్ర విచారణ జరిపి, అభ్యర్థులకు న్యాయం చేయాలి. నామినేషన్ కేంద్రాల లోపల, బయట సీసీ కెమెరాలు ఏర్పాటు చేయాలని, వెబ్‌కాస్టింగ్ నిర్వహించాలని ఎస్ఈసీని కోరాం. హైకోర్టు ఆదేశాలు ఉన్నప్పటికీ అనేక ప్రాంతాల్లో తగిన ఏర్పాట్లు చేయలేదు. ఎన్నికల ప్రక్రియ పారదర్శకంగా సాగాలంటే ప్రతి కేంద్రంలో పర్యవేక్షణ ఉండాలి. అభ్యర్థులకు భద్రత కల్పించి, అక్రమాలకు అవకాశం లేకుండా ఎన్నికల సంఘం చర్యలు తీసుకోవాలి.

22 ప్రాంతాల్లో అక్రమాలు.. సాక్ష్యాధారాలతో ఫిర్యాదు

- " మున్సిపల్ ఎన్నికల ప్రక్రియలో భాగంగా రాష్ట్రవ్యాప్తంగా 22 ప్రాంతాల్లో వైయస్ఆర్‌సీపీ అభ్యర్థుల నామినేషన్ల అడ్డగింతలు, దాడులు, పత్రాల చించివేతకు సంబంధించిన వీడియోలు, సాక్ష్యాధారాలను ఎస్ఈసీకి అందజేశాం. ఎంపీలు మిథున్‌రెడ్డి, గురుమూర్తి, వైయస్ అవినాష్‌రెడ్డిపై జరిగిన దాడుల దృశ్యాలను కూడా సమర్పించాం. టీడీపీ శ్రేణుల దాడులను పోలీసులు అడ్డుకోకపోగా, కొన్ని చోట్ల పోలీసులే నామినేషన్ పత్రాలను బలవంతంగా లాక్కున్నారు.

అధికారం శాశ్వతం కాదు

- మాజీ ఎమ్మెల్యే కాసు మహేష్‌రెడ్డి ధ్వజం



పల్నాడు: అధికారం ఎవరికీ శాశ్వతం కాదని వైయస్ఆర్‌సీపీ నేత, మాజీ ఎమ్మెల్యే కాసు మహేష్‌రెడ్డి హెచ్చరించారు. నరసరావుపేటలోని తన నివాసంలో మీడియాతో మాట్లాడిన మాజీ ఎమ్మెల్యే కాసు మహేష్‌రెడ్డి, స్థానిక సంస్థల ఎన్నికల్లో కూటమి ప్రభుత్వం అధికార బలాన్ని ఉపయోగించి వైయస్ఆర్‌సీపీ అభ్యర్థుల నామినేషన్లను అడ్డుకుంటోందని మండిపడ్డారు. ఓటమి భయంతోనే అక్రమ అరెస్టులు, బైండోవర్లు, తప్పుడు కేసులతో అభ్యర్థులను భయభ్రాంతులకు గురిచేస్తున్నారని ఆరోపించారు. ఎన్నికల సంఘం స్వతంత్రంగా వ్యవహరించి, ఎన్నికలు స్వేచ్ఛగా, నిష్పక్షపాతంగా జరిగేలా చర్యలు తీసుకోవాలని కోరారు. దాచేపల్లిలో వైయస్ఆర్‌సీపీ అభ్యర్థిపై తప్పుడు కేసు బనాయించారని, గురజాలలో నామినేషన్ దాఖలు చేయకుండా అడ్డుకునే ప్రయత్నాలు జరిగాయని కాసు మహేష్‌రెడ్డి పేర్కొన్నారు. నామినేషన్ డిపాజిట్ చెల్లింపునకు సంబంధించిన రసీదు ఇచ్చిన తర్వాత కూడా స్క్రూటినీలో నామినేషన్‌ను తిరస్కరించడం అన్యాయమని విమర్శించారు. స్థానిక ఎన్నికలను నిష్పక్షపాతంగా నిర్వహించే ఉద్దేశం లేకపోతే చట్టాలను మార్చుకుని అధికార పార్టీ నేతలే పదవుల్లోకి వచ్చేలా రాసుకోవాలని ఎద్దేవా చేశారు. రాజ్యాంగబద్ధంగా పనిచేయాల్సిన పోలీసులు, ఎన్నికల అధికారులు అధికార పార్టీకి అనుకూలంగా వ్యవహరించకూడదని స్పష్టం చేశారు. వైయస్ఆర్‌సీపీ ప్రభుత్వం తిరిగి అధికారంలోకి వచ్చిన తర్వాత ఎన్నికల అక్రమాలు, తప్పుడు కేసులపై ప్రత్యేక దర్యాప్తు బృందంతో విచారణ జరిపిస్తామని హెచ్చరించారు. గురజాల నియోజకవర్గంలో ఏకగ్రీవాల పేరుతో ప్రజల హక్కులను కాలరాస్తున్నారని, ఈ విధానం టీడీపీకి రాజకీయంగా నష్టాన్నికలిగిస్తుందని వ్యాఖ్యానించారు. అధికారం ఎవరికీ శాశ్వతం కాదని, ప్రజాస్వామ్యాన్ని అణచివేసే విష సంస్కృతి చివరకు దానిని ప్రోత్సహించిన వారికే శాపంగా మారుతుందని కాసు మహేష్‌రెడ్డి స్పష్టం చేశారు.

చంద్రబాబుకు దమ్ముంటే దగ్గరుండి నామినేషన్ వేయించాలి

- తన పాలన మీద నమ్మకం ఉంటే ఎన్నికలు స్వేచ్ఛగా జరగనివ్వాలి
- నామినేషన్ వేసే అభ్యర్థులకు రక్షణ లేకపోగా పోలీసుల ఎదుటే దాడులు
- వైఎస్సార్‌సీపీ అభ్యర్థులు ప్రైవేట్ సెక్యూరిటీ తెచ్చుకోవాల్సిన దుస్థితి
- తన అసమర్థతను కప్పిపుచ్చుకునేందుకే జగన్ పై చంద్రబాబు విమర్శలు
- ఎస్వీ సతీష్ కుమార్ రెడ్డి ధ్వజం



వైఎస్సార్ కడప: ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడికి నిజంగా దమ్ము, ధైర్యం ఉంటే ప్రతిపక్ష అభ్యర్థులకు రక్షణగా నిలబడి దగ్గరుండి మరీ నామినేషన్లు వేయించాలని వైఎస్సార్‌సీపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎస్వీ సతీష్ కుమార్ రెడ్డి సవాల్ విసిరారు. వైఎస్సార్ కడప జిల్లాలోని పార్టీ కార్యాలయంలో ఆయన మీడియాతో మాట్లాడుతూ.. ఆంధ్రప్రదేశ్‌లో స్థానిక సంస్థల ఎన్నికల ప్రక్రియను అధికార పార్టీ, కొందరి అధికారులు కలిసి ఎంత పరాకాష్టకు, ఎంత నికృష్ట స్థాయికి దిగజార్చారో రాష్ట్ర ప్రజలందరూ చూస్తున్నారని తీవ్రంగా మండిపడ్డారు. భారత ప్రజాస్వామ్యంలో ఏజెన్సీ ప్రాంతాలలో, మారుమూల అడవులలో కూడా ఓటు హక్కు వినియోగించుకునే గొప్ప వెసులుబాటు ఎన్నికల సంఘం కల్పిస్తుందని, కానీ నేడు చంద్రబాబు కూటమి పాలనలో కనీసం నామినేషన్ కూడా వేయనివ్వని దుస్థితి నెలకొందని మండిపడ్డారు. ఆయన ఇంకా ఏమన్నారంటే...

జగన్ గారి ప్రజాదరణ తగ్గించి చూపే కుట్రలు:

వైఎస్ జగన్ గారి ప్రజాదరణను తగ్గించేందుకు చంద్రబాబు కుట్రలు చేస్తున్నారు. తన ప్రభుత్వ అసమర్థతను, ఎన్నికల హామీల అమలులో వైఫల్యాలను కప్పిపుచ్చుకునేందుకు జగన్ గారిపై నిందలు వేస్తున్నారు. కడప జిల్లా నుంచి మొదలుపెట్టి పుంగనూరు మీదుగా రాష్ట్రవ్యాప్తంగా ఎన్నికల ప్రక్రియను అడ్డుకోవడం, వైఎస్సార్‌సీపీ అభ్యర్థులను భయపెట్టడం, నామినేషన్లు వేయకుండా నిరోధించడం వంటి చర్యలకు పాల్పడుతున్నారు. ప్రజాస్వామ్యంలో ఓటు హక్కును వినియోగించుకునేందుకు ఏజెన్సీ ప్రాంతాల్లో సైతం వెసులుబాటు కల్పించే వ్యవస్థ మనది. అలాంటిది మన రాష్ట్రంలో అభ్యర్థులకు నామినేషన్ వేసే అవకాశం కూడా ఇవ్వని పరిస్థితులు కల్పించడం దుర్మార్గం. చంద్రబాబుకు ధైర్యముంటే వైఎస్సార్‌సీపీ అభ్యర్థులను అడ్డుకోవడం మానేసి, వైఎస్సార్‌సీపీ అభ్యర్థులతో ఆయనే దగ్గరుండి నామినేషన్లు వేయించాలి. ప్రజాస్వామ్య పద్ధతిలో ఎన్నికలను ఎదుర్కొనే ధైర్యం లేక పోలీసులను, అధికారులను అడ్డం పెట్టుకుని ప్రతిపక్ష అభ్యర్థులను అడ్డుకోవడం ఎందుకు?

ఎస్వీనే నామినేషన్లు అడ్డుకున్నారు:

పులివెందుల మున్సిపాలిటీలో మొదటి రోజే మా చైర్మన్ అభ్యర్థితో పాటు 22 మంది కౌన్సిలర్ అభ్యర్థులు నామినేషన్లు దాఖలు చేశారు. మిగిలిన 18 వార్డుల్లో నామినేషన్లు వేసేందుకు వెళ్లినప్పుడు పోలీసులు సమయం ఇస్తామని చెప్పి, ఆ తర్వాత మమ్మల్ని కార్యాలయంలోకి వెళ్లనివ్వలేదు. జిల్లా ఎస్పీ ఎంపీ వైఎస్ అవినాష్ రెడ్డికి సమయం ఇస్తామని హామీ ఇచ్చి ఆ హామీని నిలబెట్టుకోకుండా అభ్యర్థులను అడ్డుకోవడం వెనుక ఎవరి ఒత్తిడి ఉంది? నిరసన సమయంలో టియర్ గ్యాస్ ప్రయోగించడం, గాల్లోకి కాల్పులు జరపడం వంటి ఘటనలపై సమగ్ర విచారణ జరగాలి. పోలీసులే రాళ్లు విసిరి, తిరిగి ఎంపీ వైఎస్ అవినాష్‌రెడ్డిపై దాడి చేశారంటూ ఆరోపణలు చేయడం, హత్యాయత్నం కేసు నమోదు చేసి 600 నుంచి 700 మందిని నిందితులుగా చేర్చినట్లు వచ్చిన ఆరోపణలపై ప్రభుత్వం సమాధానం చెప్పాలి.

ప్రజాస్వామ్యంపై గౌరవం ఉందా?

రాయచోటిలో వైఎస్సార్‌సీపీ కార్యాలయం వద్ద కార్లపై పెట్రోల్ బాంబులు విసిరి నిప్పంటించిన ఘటనపై కూడా సమగ్ర విచారణ జరగాలి. స్థానికంగా పరిస్థితులు ఎంత దారుణంగా ఉన్నాయో తెలుసుకోకుండా, పంజాబ్, బీహార్ నుంచి గూండాలను తీసుకొచ్చారని చంద్రబాబు వక్రీకరణలు చేయడం ఏమిటి? భద్రత కోసం వచ్చిన సిబ్బంది వివరాలను పరిశీలించి వాస్తవాలు చెప్పాల్సిన బాధ్యత ముఖ్యమంత్రిపై లేదా? ప్రజాస్వామ్యంపై గౌరవం ఉన్న వ్యక్తి ఇలాంటి ఆరోపణలు చేసే ముందు వాస్తవాలను తెలుసుకోవాలి.

టీడీపీ గూండాలు రాడ్లతో తిరుగుతుంటే..

కడప, రాజంపేట, రాయచోటి, పుంగనూరు, తిరుపతి, పల్నాడు, బద్వేలు, జమ్మలమడుగు, ఎర్రగుంట్ల, పులివెందుల ప్రాంతాల్లో ఎన్నికల సందర్భంగా దాడులు, బెదిరింపులు, నామినేషన్ల అడ్డగింతకు సంబంధించిన ఘటనలు చోటుచేసుకున్నాయి. టీడీపీ వర్గాలు కర్రలు, కత్తులు, రాడ్లతో తిరుగుతున్నాయనే ఆరోపణలు వస్తుంటే, వైఎస్సార్‌సీపీ నాయకులు, కార్యకర్తలపై మాత్రం సెక్షన్ 144 పేరుతో ఆంక్షలు విధిస్తున్నారు. చంద్రబాబుకు నిజంగా ప్రజాబలం ఉందని నమ్మకం ఉంటే, పోలీసులను, అధికారులను అడ్డం పెట్టుకుని నామినేషన్లు అడ్డుకోవడం, ప్రతిపక్ష అభ్యర్థులను కేసులతో భయపెట్టడం మానుకోవాలి. ప్రజాస్వామ్యంపై గౌరవం ఉంటే ప్రతి అభ్యర్థికి నామినేషన్ వేసే అవకాశం కల్పించాలి.